క్లుప్తంగా

హనిమిరెడ్డి గెలుపు అద్దంకికి మలుపు



వృద్ధురాలికి నమస్కరించి ఓటు అభ్యర్థిస్తున్న ఆదిలక్ష్మి

అద్దంకి: వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి గెలుపు నియోజకర్గానికి మలుపు అవుతుందని ఆపార్టీ అసెంబ్లీ అభ్యర్థి సతీమణి పానెం ఆదిలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని శంఖవరప్పాడు గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా హనిమిరెడ్డిని, ఎంపీగా సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మార్టూరు: మండల కేంద్రం మార్టూరు బలరాం కాలనీ, యాదవుల కాలనీలో ఆదివారం వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు పంచుతూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి పర్చూరు అసెంబ్లీ అభ్యర్థిగా యడం బాలాజీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భుక్యా శాంతిబాయి మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, అట్లూరి సుకుందరావు, రషీద్, సులేమాన్, ఆనంద్, చిమ్మిరిబండ, శ్రీను, కొండ మస్తాన్, గర్నెపూడి రవిచంద్, పుట్టా వీరయ్య చౌదరి, ముప్పా నాగేశ్వరరావు, ఉయ్యాల దానియేలు, రాజానాయక్, మోషే నాయక్, కొండ మస్తాన్, అడకా గంగయ్య, ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

భాగవతంలో ప్రతి కథా మోక్షానికి మార్గం

అద్దంకి రూరల్: మహాకవి పోతన రచించిన భాగవతంలో ప్రతికథా మోక్షానికి సోపానమేనని కవి, కార్యక్రమ ఉపాన్యాసకులు వారణాశి రఘురామశర్మ అన్నారు. ఆదివారం స్థానిక కమలేశ్వరస్వామి దేవస్థానంలో సృజన సాహిత్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి సభాధ్యక్షుడిగా లక్కరాజు శ్రీనివాసరావు, మలాది శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. దీనిలో భాగంగా పోతన రచించిన భాగవంతంలోని గజేంద్రమోక్షంపై పలువురు కవులు విశ్లేషించారు. అనంతరం సృజన కవి, శతాధిక వృద్ధుడు నీలం రాజు నరసింహారావు మృతికి సృజన కవులు ఘనంగా నివాళులర్పించారు. ఉబ్బాదేవపాలన, డీపీఎం సత్యనారాయణ, జ్యోతి చంద్రమౌళి, గాడేపల్లి దివాకరదత్తు పలువురు ప్రసంగించారు. కార్యక్రమంలో రుద్రయ్య, చప్పిడి వీరయ్య, అన్నమనేని వెంకటరావు, నారాయణం బాలసుబ్రమణ్యం సాహితీ మిత్రులు, కవులు పాల్గొన్నారు.

నామినేషన్‌తో ప్రత్యర్థుల్లో ఓటమి భయం

- అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తాం
- నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా
- అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి



ప్రచార కార్యక్రమంలో హాజరైన భారీ జనసందోహం

జే.పంగులూరు: నా నామినేషన్‌కు స్వచ్ఛందంగా తరలివచ్చిన జనాన్ని చూసి ప్రత్యర్థులు గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి.. వారిలో ఓటమి భయం పట్టుకుందని వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. ఆదివారం మండంలోని తూర్పుతక్కెళ్లపాడులో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న హనిమిరెడ్డికి వేద పండితులు మంత్రోచ్ఛరణలతో గ్రామ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ముందుగా గ్రామంలోని పోలేరమ్మ, రాములవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో గ్రామంలో ప్రతి ఒక్కరిని ఓటు అడుగుతూ, ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలు పంచుతూ కార్యక్రమం ముందుకు సాగింది. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ నేను అద్దంకి బాధ్యతలు చేపట్టి నాటి నుంచి నన్ను ఎంతోగానో ఆదరిస్తున్నారన్నారు. అద్దంకి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానన్నారు. నామినేషన్ సమయంలో వైఎస్సార్ సీపీ దెబ్బకు అద్దంకి ఎలా దద్దరిల్లిందో మే 13 జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఈవీఎంలు కూడా దద్దరిల్లేలా చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రత్యర్థులకు డిపాజిట్లు కూడా లేకుండా గల్లంతు కావాలన్నారు. 25 ఏళ్లుగా అద్దంకి ఎమ్మెల్యేగా చేసిన వ్యక్తి, పదవిని అడ్డుపెట్టుకొని వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడ్డాడు కాని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది లేదని దుయ్యబట్టారు. అభివృద్ధి అంటే ఏంటో నేను ఎమ్మెల్యే అయిన తరువాత నియోజక వర్గ ప్రజలు చూస్తారన్నారు.

2024 మేనిఫెస్టో చాలా గొప్పది..

సీఎం జగన్ మోహన్‌రెడ్డి శనివారం విడుద చేసిన మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సంక్షేమ పాలనను యథావిధిగా కొనసాగిస్తామని అన్ని వర్గాల ప్రజలకు మరోసా భరోసా ఇచ్చారు. ఇప్పటికే సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశంలోనే మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పులికం కోటిరెడ్డి, జంపాని రవిబాబు, గ్రామ సర్పంచ్ మేదురి అంజియ్య, గ్రామ నాయకులు వెంకటరామిరెడ్డి, ఆకేంద్ర, విజయ్‌కుమార్, తలారి సుబ్బారావు, షేక్ కాలేషా, సాగర్, సతీష్, రవికుమార్, సురేష్, జక్రయ్య, ప్రసాద్, కోటేశ్వరావు, నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి అన్ని గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయంలో బూత్ కమిటీ కీలకం



మాట్లాడుతున్న కరణం అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

- బూత్ కమిటీ సభ్యులతో సమావేశం
- పాల్గొన్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

వేటపాలెం: ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది మండల కమిటీ, బూత్ కమిటీ సభ్యులు చురుకుగా పని చేయాలని వైఎస్సార్ సీపీ చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. దేశాయిపేట గ్రామంలో గ్రామ పార్టీ నాయకుడు, బూత్ కమిటీ సభ్యులతో వెంకటేష్ సమావేశం ఆదివారం నిర్వహించారు. మే 13న ఎన్నికల జరగున్న నేపథ్యంలో ప్రతి బూత్‌లో ఎన్ని ఓట్లు ఉన్నాయి. వాటికి సంబంధించిన పూర్తి వివరాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఓటు కీలకంగా భావించాలన్నారు. మండల గ్రామ కమిటీ నాయకులతో ఎప్పటికప్పుడు సంప్రదించుకుంటూ బూత్ కమిటీ సభ్యులు ముందుకు సాగాలన్నారు. ఇప్పుడు మీరు చేసే ప్రతి పని పార్టీ గెలుపునకు బాటలు వేయాల్సి ఉంటుందన్నారు. దేశాయిపేటలో వైఎస్సార్ సీపీకి అధిక మెజార్టీ తీసుకురావడానికి కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, మాజీ ఎంపీపీ చల్లా జనార్దన్, మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, కర్ణ లక్ష్మారావు పాల్గొన్నారు.



అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్‌ను కలిసిన వాడరేవు వలంటీర్లు

సైనికుల్లా పనిచేయాలి..

చీరాల టౌన్: గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యతనిచ్చిన సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పిలుపునిచ్చారు. వాడరేవు గ్రామంలోని సచివాలయం–1లో 12 మంది, సచివాలయం–2లో 7 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసి ఆదివారం రామకృష్ణాపురంలోని క్యాంపు కార్యాలయంలో వెంకటేష్‌ను కలిశారు. వెంకటేష్‌ను కలిసిన వారిలో గ్రామపెద్దలు అక్కల శ్రీనివాసరెడ్డి, ఐఆర్‌జీ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించే బాధ్యత మీదే

- అసెంబ్లీ అభ్యర్థిని కలిసి మద్దతు తెలిపిన పలు గ్రామాల ప్రజలు
- టీడీపీ వీడి పార్టీలో చేరిన వైఎస్సార్ సీపీ నాయకులు



అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీని కలిసిన చింతగుంపల గ్రామస్తులు

చినగంజాం/యద్దనపూడి/మార్టూరు: నియోజకర్గంలో ప్రతి కార్యకర్త, నాయకులు సమష్టిగా పనిచేసి వైఎస్సార్ సీపీ విజయాన్ని అందించాలని పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం చీరాలలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన ప్రజలు, నాయకులు బాలాజీని కలిసి మద్దతు తెలిపారు. చినగంజాం మండలంలోని చింతగుంపల గ్రామానికి చెందిన ఎస్సీ నాయకులు బాలాజీని కలిసి మద్దతును తెలిపారు. గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరణం రామకృష్ణ, రాపర్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో చీరాల పార్టీ కార్యాలయంలో బాలాజీని కలిసి తమ మద్దతు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన కాటూకూరి విజయ్ కుమార్, కాటుకూరి సురేష్ బాబు, బొజ్జం కిషోర్ బాబు, రాపర్ల బాబురావు, మొలతోటి పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

43 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక..

మార్టూరు మండలంలోని రాజుపాలెం ఎస్టీ కాలనీకి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. యడం బాలాజీ సమక్షంలోని చీరాలలోని ఆయన కార్యాలయంలో రాజుపాలెం పార్టీ నాయకులు తిరుపతి వెంకట విష్ణు, రావెళ్ల అంజిబాబు, వేల్పుల పోలిరాజు, కొమెర శ్రీను, ఆనంగి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి బాలాజీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వలపర్ల ఎస్సీ కాలనీకి చెందిన 13 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అభిషేక్ నాగయ్య, తాళ్లూరి భూషణం, తాళ్లూరు సిసింద్రీ, యోహాను, ప్రేమ్ కుమార్, అమర్నాథ్, ప్రభుదాస్ నాని సురేష్ మురికిపూడి అజయ్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.



బాలాజీ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన రాజుపాలెం ఎస్టీ కాలనీ వాసులు



యడం బాలాజీని కలిసిన జాగర్లమూడి నాయకులు, కార్యకర్తలు

■ పర్చూరు నెహ్రూ కాలనీకి చెందిన టీడీపీ ముస్లిం నాయకులకు బాలాజీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాలనీకి చెందిన సయ్యద్ లాలూ, సయ్యద్ కరిముల్లా, సయ్యద్ చాంద్,షేక్ మస్తాన్‌వలి, కుంచాల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

■ పర్చూరు మండల టైలర్స్ అసోసియేషన్ నాయకులు బాలాజీకి మద్దతు తెలిపారు. మండల టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ కరిముల్లా, వైస్ ప్రెసిడెంట్ షేక్ గాలీబు, సెక్రటరీ షేక్ జాకీర్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ గంగాధర వెంకటేశ్వర్లు, ట్రెజరర్ మీరావలి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు షేక్ బాజీ, షేక్ ఆలీం, షేక్ ఇబ్రహీం,షేక్ ఖాసిం వలి, షేక్ మహబూబ్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

■ మేము పార్టీ మారుతున్నామంటూ వస్తున్న అపోహలను నమ్మవద్దని మేము వైఎస్సార్‌సీపీలోనే ఉన్నామని అడుసుమల్లి మాదిగ కాలనీ వాసులు స్పష్టం చేశారు. కాలనీ వాసులు కొందరు బాలాజీని కలిశారు. ఎవరి మాట వినవద్దని తాను అండగా ఉంటానని బాలాజీ వారికి భరోసా ఇచ్చారు. బాలాజీని కలిసిన వారిలో బొజ్జా పెద్ద బాబురావు, బొజ్జా దావీదు, కుంచాపు మరియదాసు, బొజ్జా బాబవవు, కుంచాపు దేవదానం, కుంచాపు ఏబులు, కుంచాపు సీమోను, ఆరుమళ్ళ వీరయ్య, కుంచాపు పుల్లయ్య, బొజ్జా రవి, మన్నం ఆనందరావు, కుంచాపు రత్తయ్య, కుంచాపు సుధీర్, దళిత నాయకులు కూరాకుల ఇస్సాక్ తదితరులు ఉన్నారు.

■ యద్దనపూడి మండలంలోని జాగర్లమూడి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు చీరాలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, సర్పంచ్ తమ్మలూరి ఎమ్మెలమ్మ, కోఆప్షన్‌సభ్యుడు షేక్ బాజీ, గాదె ఉమారెడ్డి, ఆళ్ల పానకాలరెడ్డి, తమ్మా వెంకటేశ్వరరెడ్డి, మున్నంగి వంశీధరరెడ్డి, తమ్మలూరి జక్రయ్య, షేక్ సుభాని, తమ్మా శివకుమారి, గాదె అంజమ్మ, అట్లూరి పద్మావతి, ఆళ్ల కమల, ఆళ్ల శివారెడ్డి, ఈమని కోటిరెడ్డి, శీలం సులోచన, తదితరులు ఉన్నారు.

మహిళల పక్షపాతి జగనన్నను గెలిపించుకుందాం



మహిళతో మాట్లాడుతున్న యడం లక్ష్మి

మార్టూరు: మహిళా స్వావలంబనతోనే సమాజం అభివృద్ధి చెందుతుందనే సదాశయంతోనే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో సింహభాగం మహిళలకు కేటాయించారని.. అటువంటి సీఎంను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ సోదరి యడం లక్ష్మి పిలుపునిచ్చారు. మండలంలోని ఇసుకదరిశి, ద్రోణాదుల గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా బాలాజీని, ఎంపీగా నందిగం సురేష్‌లను గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్తెనపల్లి నారాయణమ్మ, మాజీ జెడ్పీటీసీ వినుకొండ సుధాకర్, గోరంట్ల లక్ష్మీ నారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు సయ్యద్, సైదా సాహెబ్, షేక్ మహమ్మద్ మురికిపూడి తాతయ్య, నాగేంద్ర మరియదాసు, సుందరరావు, ద్రోణాదుల గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంకటేష్ గెలుపునకు సంపూర్ణ సహకారం



మాజీ సర్పంచ్ దంపతులతో ఎమ్మెల్యే కరణం

వేటపాలెం: చీరాల వైఎస్సార్ సీపీ పార్టీ అభ్యర్థి కరణం వెంకటేష్ గెలుపు కోసం తన సంపూర్ణ సహకారం అందిస్తామని మాజీ సర్పంచ్‌లు బట్టా లీలానంద ప్రసాద్, బట్టా అనంత లక్ష్మీ పేర్కొన్నారు. రామన్న పేట పంచాయతీ రావూరిపేటలోని మాజీ సర్పంచ్ లీలానంద ప్రసాద్, బట్టా అనంత లక్ష్మీతో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల తమకు పూర్తి సహకారం అందించారని ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ కోసం కృషిచేయాలని కోరారు. అన్ని విధాలా తాము అండగా ఉంటామని గ్రామ అభివృద్ధి కోసం కృషిచేస్తామని తెలిపారు. వీరి వెంట మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, పృథ్వీ చంద్రమోహన్, దంతం హనుమంతరావు, దంతం వెంకట సుబ్బారావు, పల్లపోలు శ్రీనివాసరావు, సాధు రాఘవ ఉన్నారు.

నవరత్నాల పథకాలతో అందరికీ లబ్ధి

- ఎన్నికల ప్రచారంలో ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి



ప్రభుత్వంలో జరిగిన మంచిని వివరిస్తున్న వైవీ భద్రారెడ్డి

మేదరమెట్ల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందాం.. అలా అయితేనే ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్లలో నాలుగో రోజు ఆదివారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రచారారినికి వచ్చిన వైవీకి ఘనం స్వాగతం పలికారు. పేదల బతుకులు జగనన్న ప్రభుత్వంలో ఎంతో బాగున్నాయని ఎప్పుడు ఎన్నికలు వస్తాయా ఆయన్ను తిరిగి ముఖ్యమంత్రిగా చూసుకునేందుకు సిద్ధంగా ఉన్నామంటూ ప్రజలు వైవీకి తెలిపారు. మనమందరం అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలస్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, వైస్ ఎంపీపీ నరేష్‌కుమార్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు యర్రం రత్నారెడ్డి, కోయి అంకారావు, మాజీ సర్పంచ్‌లు జజ్జర ఆనందరావు, పేరం నాగలక్ష్మీ, జంపు వెంకట్రావు, మండల, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నక్కబొక్కలపాడులో రేపు ఆరోగ్య సురక్ష శిబిరం

బల్లికురవ: మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలో ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి రమీజ్‌అహమ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో చూపించుకున్న రోగులు కేస్‌షీట్‌లు, రిపోర్టులతో పాటు కొత్త రోగులు శిబిరానికి హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పరీక్షలు చేయించుకున్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే అన్ని సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ కుటుంబాలు



మక్కెనవారిపాలెంలో పార్టీలో చేరిన వారితో హనిమిరెడ్డి



కొరిశపాడులో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన వారితో నాయకులు

- పార్టీలోకి ఆహ్వానించిన అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

సంతమాగులూరు (అద్దంకి)/అద్దంకి/మేదరమెట్ల: మరికొన్ని రోజుల్లోనే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సంతమాగులూరు మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు మండల నాయకుడు కైపు మహేశ్‌రెడ్డి, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు కిన్నెర ఏసుబాబు ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి చిన హనిమిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించి మళ్లీ అధికారంలోకి రాబోతోందన్నారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారనడానికి వరుసగా టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరడమే ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. గతంలో టీడీపీ పాలన, ప్రస్తుత ప్రభుత్వ పాలన బేరీజు వేసుకున్న టీడీపీ సానుభూతిపరులు, నాయకులే ఆ పార్టీని వీడుతున్నారన్నారు. సమష్టి కృషితో ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

■ మండలంలోని చిన్నకొత్తపల్లి గ్రామంలో టీడీపీకి చెందిన యువకులు ఆ పార్టీని వీడి షేక్ హనీఫ్ ఆధ్వర్యంలో చిన హనిమిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. చేరిన వారిలో చెన్నుపాటి రవితేజ, వేణుబాబు, యానం ఇసాక్, రాజ్ కుమార్, షేక్ ఆషిక్, పఠాన్ ఇర్ఫాన్, ఏ వెంకటేష్, చెన్నుపాటి రాజేశ్ ఉన్నారు.

■ మండలకేంద్రమైన కొరిశపాడు అంబేడ్కర్‌కాలనీ, జగ్జీవన్‌రామ్ నగర్‌కు చెందిన 20 కుటుంబాలు హనిమిరెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గ్రామ నాయకుడు గోలి రమణబాబు ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో జ్యోతి పున్నయ్య, టీ.అశోక్, జక్రయ్య, రాజారత్నం, బాబు, కిరణ్, రాజు, నాగరాజు, ఫిలిప్స్ ఉన్నారు.

పర్చూరులో టీడీపీకి భారీ షాక్



కొల్లూరిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ అయోధ్య రామిరెడ్డి

ఇంకొల్లు (చినగంజాం): పర్చూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి భారీ షాక్ తగిలింది. సీనియర్ నాయకులబు ఇంకొల్లు గ్రామానికి మూడు సార్లు సర్పంచ్‌గా, పర్చూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎన్నో పదవులు అలంకరించిన కొల్లూరి నాయుడమ్మ, వారి కుటుంబ సభ్యులు వైఎస్సార్ సీపీలో చేరారు. రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బలాజీ సమక్షంలో పార్టీలో చేరారు. ఆయోధ్య రామిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఓటమే ధ్యేయంగా పనిచేస్తానని, నాతో పాటు ఇంకొతమంది తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలుస్తారన్నారు. పర్చూరులో బాలాజీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని జగనన్నకు కానుకగా ఇస్తామని వారు పేర్కొన్నారు. మళ్లీ సంక్షేమ పాలన రావడం తమవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తూమాటి మాధవరావు, ఏ సోమశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్ల వెంకట్రావు ఉన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాంటివి



కరపత్రాలు అందించి ఓటు అభ్యర్థిస్తున్న కరణం గీత, సుధారాణి



చేనేత కార్మికుడితో మాట్లాడుతున్న గోరంట్ల సుధారాణి

- ఎన్నికల ప్రచారంలో కరణం కుటుంబ సభ్యులు

చీరాల: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్ సీపీని మరోసారి రాష్ట్రంలో గెలిపించాలని.. అలానే కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ అభ్యర్థి సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కుమార్తె గోరంట్ల సుధారాణి ఓటర్లను అభ్యర్థిచారు. ఆదివారం మండలంలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీలో వెంకటేష్‌కు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని, ప్రతి ఓటరును ఆప్యాయంగా పలుకరించి కుటుంబానికి జరిగిన మేలు, అభివృద్ధిని వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వంపై ప్రజలలో వస్తున్న ఆదరణ చూడలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలను చేస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని వారు ఓటర్లును కోరారు. ప్రచారంలో 10వ వార్డు కౌన్సిలర్, క్లస్టర్–2 మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి, మహిళా విభాగం రాష్ట్ర సెక్రటరీ మల్లెల లలిత, చీరాల మండల మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, అమర్తపూడి రమాదేవి, కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.వైష్ణవి, దివి జయరావ్, మండా సత్యం. జి.జాన్సన్, నాగరాజు, గిరీష్, సుబ్బారాయుడు, హరిబాబు, మహిళలు పాల్గొన్నారు.

బీజేపీకి మైనార్టీ నాయకుల రాజీనామా

చినగంజాం: బీజేపీకి చెందిన ముగ్గురు మైనార్టీ నాయకులు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చ కార్యవర్గ సభ్యులు షేక్ జిలాని, బాపట్ల జిల్లా బీజేపీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కోలా సుబ్బారావు, చినగంజాం మైనార్టీ మోర్చ అధ్యక్షుడు షేక్ సుల్తాన్‌లు ఈమేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గత 12 ఏళ్లుగా బీజేపీలో కొనసాగుతున్నామన్నారు. ఈమధ్య కాలంలో బీజేపీలోని జాతీయ నాయకులు కొందరు ముస్లిం మైనార్టీ, క్రిష్టియన్ మైనార్టీకి వ్యతిరేకంగా విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నందువలన మాకు మానసిక ఆవేదన కలిగింది. కనుక పార్టీ సభ్యత్వానికి, పదవులకు రాజీనామా సమర్పిస్తున్నట్లు తెలిపారు.